క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మెయింటెనెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా శనివారం పోరుమామిళ్ల మండలం, బి. కోడూరు మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈఈ (ఆపరేషన్) తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్: జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకెల పెద్దపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీలోని తిమ్మరాజు పల్లె, నక్కలగండి, ఓగూరుకొట్టాలు గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని తెలిపారు. టీడీపీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ కుప్పాలరమణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపిటీసీ ప్రసాద్, నాయకులు మాచయ్య, చెన్నయ్య, వీరయ్య, రామసుబ్బయ్య, రఘు పాల్గొన్నారు.

24న తిరుమలకు పాదయాత్ర

రాజుపాళెం: మండల కేంద్రమైన రాజుపాళెం నుంచి ఈనెల 24న తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న పాదయాత్ర కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల భక్తులు తమ వెంట రావచ్చునని, పాదయాత్రగా వచ్చిన వారికి టిఫెన్, భోజనం ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. తిరిగి 30వ తేదీ నాటికి తిరుమలకు చేరుకుంటామని, పూర్తి వివరాల కోసం 9182099517, 7989974405 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పోరుమామిళ్ల: పట్టణ శివారులోని మల్లకతువ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. కలసపాడు మండలం మామిళ్లపల్లెకు చెందిన బక్కిరెడ్డి శ్రీనివాసులరెడ్డి వద్ద 9 మద్యం బాటిళ్లు, బత్తుల బాల గంగరాజు దగ్గర 15 బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

ఐదు శాతం ఆస్తిపన్ను రాయితీ

బద్వేలు అర్బన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024–2025) సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఈ నెల (ఏప్రిల్) 30వ తేదీలోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏడాది పన్నును ముందస్తుగా చెల్లించే వారికి ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. డిమాండ్ నోటీసుల కోసం వేచి చూడకుండా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. పన్ను చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఆయా వార్డు సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు సెలవు రోజుల్లో కూడా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు పలు రుణాలు అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు సీనియర్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. కడప నగరం హరిత హోటల్ బ్రాంచ్‌లో 130వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. నరసింహారావు మాట్లాడుతూ బంగారు రుణాలు, ఇంటి రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఖాతాదారులందరూ రాబోయే రోజుల్లో తమ వంతుగా సహాయ సహకారాలు అందించి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ విజయ నరసింహులు పాల్గొన్నారు.

ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన శివచంద్రారెడ్డి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: ఎవరైనా జగన్ జెండా తన స్వార్థ రాజకీయాల కోసం వదిలేస్తే ఏకాకులుగా మిగిలే పరిస్థితి ఉందని, ఆ పార్టీ జెండా పట్టిన వారే రాజులని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని కానపల్లె గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ శివచంద్రారెడ్డిని జగన్ పార్టీని వీడవద్దని పంచాయతీ ప్రజలు విన్నవించుకున్నారన్నారు. వారి మాటలను లెక్క చేయకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వదిలి టీడీపీలో చేరారన్నారు. శివచంద్రారెడ్డి స్వగ్రామమైన కానపల్లెలో జరిగిన ప్రచారానికి ప్రతి ఇంటి నుంచి కదిలి వచ్చి స్వాగతం పలికారని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో పంచాయతీ ప్రజలంతా ఏకపక్ష తీర్పు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. జగన్ పార్టీని శివచంద్రారెడ్డి వదలడంతో ప్రజలంతా ఆయనను పక్కన పెట్టారని పేర్కొన్నారు.

బెదిరిస్తున్న శివచంద్రారెడ్డి

గ్రామంలోని రెడ్డి సామాజికవర్గం, యాదవులు, ఎస్సీలందరూ జగనన్నకు మద్దతుగా నిలబడ్డారని తెలిపారు. వీరిని ప్రత్యక్షంగా, పరోక్షంగా శివచంద్ర బెదిరిస్తున్నారని ఆరోపించారు. శాంతియుత వాతావరణమనే తన లక్ష్యమని, రాజకీయంగా తేల్చుకుంటాం తప్ప మరొక చర్యలకు పాల్పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తనపై హత్యాయత్నం చేసిన టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండారెడ్డిపై తాము ప్రతిదాడి చేయలేదన్నారు. సమావేశంలో బండి వెంకటరమణారెడ్డి, కొనిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కొనిరెడ్డి కుళ్లాయిరెడ్డి, విలేకరి సుబ్బయ్య, కుళ్లు పెద్ద సుబ్బరాయుడు, రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్లుపల్లె ప్రభాకర్ రెడ్డి, గుమ్మళ్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


రాచమల్లుకు ఘన స్వాగతం

కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్వగ్రామం కానపల్లెలో ఎమ్మెల్యే రాచమల్లుకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటా ఎమ్మెల్యేకు మద్దతుగా మాట్లాడుతూ జగన్ పార్టీకి ఓట్లు వేస్తామని ప్రకటించారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేస్తామని, పార్టీలో ఎవరు ఉన్నా లేకున్నా తాము జగన్ వెంటనే నడుస్తామని ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి తనయులు మల్లెల మురళీధర్‌రెడ్డి, మల్లెల రాజారాంరెడ్డి, ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణి,లారీ ఓనర్ అసోసియేషన్ కార్యదర్శి వేంపల్లె సురేంద్రనాథ్‌రెడ్డి, వార్డు మెంబర్ తిరుపాల్‌రెడ్డి, గుండా లక్ష్మిరెడ్డి, పుత్తా చంద్రశేఖర్‌రెడ్డి, దూల నరసింహారెడ్డి, శ్రీపతి మనోహర్, గుమ్మళ్ల కృష్ణారెడ్డి, రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, ఎంపీపీ శేఖర్ యాదవ్,ముఖ్య నాయకులు కల్లూరు నాగేంద్రారెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, గజ్జల కళావతి, గుమ్మళ్ల పద్మావతి, వార్డు మెంబర్లు చికెన్ బాషా, హనుమంతరెడ్డి, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


జగనన్నను గెలిపించుకుందాం

రాజుపాళెం: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పర్లపాడు గ్రామంలో వెల్లాల దేవస్థానముల చైర్మన్ జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నేళ్లుగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వెల్లాల దేవస్థానముల చైర్మన్ జగదీశ్వరరెడ్డి, వెంకటపతి రెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సర్వేశ్‌రెడ్డి, జయంత్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ప్రవళిక, గృహ సారథుల కన్వీనర్ పరిమళ, సింగిల్ విండో చైర్మన్ బాల నాగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



కలసపాడు: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



మైదుకూరు: ఎంపీడీఓకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న వలంటీర్లు

మైదుకూరు: మైదుకూరు మండలంలో గ్రామ వలంటీర్లుగా పనిచేస్తున్న 41 మంది శుక్రవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. మండలంలోని వనిపెంట గ్రామ సచివాలయం పరిధిలో 25 మంది వలంటీర్లు, తువ్వపల్లె గ్రామ సచివాయం పరిధిలో 16 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా కొందరు వ్యవహరించి, పింఛన్ పంపిణీకి దూరమయ్యేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే తాము ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

36 మంది వలంటీర్ల రాజీనామా

కలసపాడు: మండలంలోని ఎగువరామాపురం, చింతలపల్లి గ్రామ సచివాలయాల పరిధిలోని 36 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావుకు అందించారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న తమను అవమానపరుస్తూ పింఛన్ల పంపిణీకి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే తాము రాజీనామా చేశామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తిరిగి సీఎం అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

జగనన్న కోసం సైనికుల్లా పనిచేస్తాం

ఖాజీపేట: జగనన్న కోసం సైనికుల్లా పనిచేస్తామని వలంటీర్లు ప్రకటించారు. ఖాజీపేట మండలంలో పుల్లూరు పంచాయితీలోని 10 మంది ఖాజీపేట –2 సచివాలయ పరిధిలోని 5 గురు, మిడుతూరు పంచాయితీ పరిధిలోని 9 మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి ఎంపీడీఓ, పంచాయితీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని ప్రకటించారు.

అంతర్జాతీయ అంతరిక్ష దినోత్సవం

పులివెందుల టౌన్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అంతర్జాతీయ అంతరిక్ష దినోత్సవంపై శుక్రవారం అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఖగోళ విజ్ఞానం కొత్తపుంతలు సంతరించుకుందని, నాసా ద్వారా సూర్యుడి వాతావరణాన్ని పార్కర్ సోలా ద్వారా కనుగొన్నారన్నారు. బాలనారాయణ మాట్లాడుతూ సూర్యుని నుండి వేడి ఎలా వస్తుంది.. బాహ్యావలయంలో ఏ మార్పులు జరుగుతున్నాయి.. సూర్యునికి దగ్గరగా వెళ్లి పరిశోధనలు చేస్తున్నారన్నారు.

సంక్షేమ పాలన సాగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అందించిన సంక్షేమ పాలన వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని, సంక్షేమ పాలన సాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కొంగనపల్లి మురళీలతో కలసి పార్నపల్లెరోడ్డు, అంకాలమ్మపేట, గోపివిహార్ వీధి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, రంగనాథస్వామి ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, జిల్లా యూత్ నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, జశ్వంత్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, రంగనాయకులు, రాము, సిద్దయ్య, మాజీ కౌన్సిలర్లు కోళ్లభాస్కర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త రవికుమార్, బలిజ సంఘ నాయకులు సోపాలవీరా, వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, నాగబాబుయాదవ్, పద్మనాభ రెడ్డి, సంపత్, రవి పాల్గొన్నారు.

●శిల్పారామంలో సందడి



రంజాన్ పండగ ముగిసిన సందర్భంగా కడప శిల్పారామానికి పెద్ద ఎత్తున నగర ప్రజలు రావడంతో సందడి నెలకొంది. ఆటవిడుపు కార్యక్రమంలో భాగంగా కడప నగరానికి చెందిన అఖిల్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు తమ నృత్యాలతో అదుర్స్ అనిపించారు. ఇటీవల విస్తృత ప్రచారంలో ఉన్న సినిమా పాటలు, జానపద గీతాలకు హుషారు గొలిపే నృత్యాలతో ఆకట్టుకున్నారు. సందర్శకులు అడుగడుగునా ప్రోత్సహిస్తూ కరతాళ ధ్వనులు చేశారు. శిల్పారామం ఏఓ శివప్రసాద్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. –కడప కల్చరల్

ఇండియా కూటమికి అండగా నిలవండి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

ప్రొద్దుటూరు క్రైం: కార్మికులందరూ ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు కోరారు. ప్రొద్దుటూరులోని కొవ్వూరు గ్రాండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులంతా సంపదను సృష్టిస్తుంటే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారి, కార్పొరేట్ వ్యవస్థలను పెంచి పోషిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తోందని విమర్శించారు. రూ. 61.50 లక్షల కోట్ల రుణాలు బ్యాంకులకు ఎగనామం పెడితే ఆయా వ్యవస్థలకు ప్రభుత్వం రాయితీలను కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. కార్మిక రంగాలు మేలు కోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. రవీంద్రనాథ్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. నాగసుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి. సుబ్బరాయుడు, బాలకాశి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సేవలు అమూల్యం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జగదీశ్వరుడు

ప్రొద్దుటూరు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వరుడు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం కళాశాల పూర్వ విద్యార్థి, కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ప్రణీత్ గ్రూప్ సీఎండీ ప్రణీత్ నరేంద్ర ఆర్థిక సహాయంతో మెరిట్ స్కాలర్‌షిప్ ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తాను ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు కళాశాలలో మౌలిక వసతుల కొరత ఉండేదని, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేయించి కళాశాలను అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రణీత్ నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం డిప్లమాలో మొదటి, రెండవ సంవత్సరాల్లో ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు రూ.5 లక్షలు విలువైన మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ నరేంద్రను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం సమన్వయకర్త పి.గురుమూర్తిరెడ్డి, సివిల్, మెకానికల్, కంప్యూటర్, ఈసీఈ, ట్రిపుల్ ఈ విభాగాధిపతులు, కళాశాల పూర్వవిద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం




కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ వెంకటేసులు

అట్లూరు: ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మైదుకూరు డీఎస్పీ వెంకటేసులు కోరారు. అట్లూరు మండల పరిధిలోని కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మకమైన గ్రామాలైన కమలకూరు, మణ్యంవారిపల్లి, కామసముద్రం, వేమలూరు, అట్లూరు, అట్లూరు క్రాస్‌రోడ్డు, రెడ్డిపల్లి, కొండూరు, ఎస్ వెంకటాపురం కాలనీలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల లక్ష్యమని, ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ రవికుమార్, బద్వేలు రూరల్ సీఐ. విక్రమసింహ, స్థానిక ఎస్ఐ కె.సి.రాజు పోలీసులు పాల్గొన్నారు.

బలిజలకు అండగా జగనన్న ప్రభుత్వం

పులివెందుల : బలిజలకు, కాపులకు రాష్ట్ర వ్యాప్తంగా అండగా ఉన్నది జగనన్న ప్రభుత్వమేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గ బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధు రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ గొప్పవారి ఆశయాలను ఎవరు ముందుకు తీసుకెళ్తున్నారో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోనే ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చుకున్న శ్రీకృష్ణదేవరాయలు ఆయన పరిపాలనలో దేవాలయాల నిర్మాణం, నీటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ పరిపాలన కొనసాగిస్తూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దాదాపు రూ.100 కోట్లతో ఆలయాల నిర్మాణం, పునఃనిర్మాణం అలాగే ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యమైన గండి దేవాలయానికి రూ.16 కోట్లతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది. ప్రస్తుతం జరుగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాపులకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటములు 23 ఎమ్మెల్యే సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జగనన్న 31 ఎమ్మెల్యే సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఎంపీ టిక్కెట్లలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కాపులకు 3 సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 5 సీట్లు కేటాయించిందన్నారు. బలిజలు, కాపులు ఈ విషయాలను గుర్తించుకోవాలన్నారు. జనసేన పోటీచేసే 24 సీట్లలో కేవలం 10 మంది మాత్రమే జనసేన పార్టీకి చెందిన వారని, మిగిలిన 14 సీట్లలో టీడీపీ, బీజేపీకి చెందిన వారు పోటీచేస్తున్నారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



అరవింద్ | వైష్ణవి | సాయిగణేష్ | రాజేశ్వరరెడ్డి | నాగేశ్వరి

ప్రొద్దుటూరు కల్చరల్: పట్టణంలోని పలు జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనపరిచారు. స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470కి అరవింద్ 466, షణ్ముఖ సాయిగణేష్, లక్ష్మీప్రసన్న, చైతన్యకుమార్, శ్రావ్య 465, సీనియర్ ఎంపీసీలో వైష్ణవి 989, లాస్యప్రియ 984, జూనియర్ బైపీసీలో హరిచందన 427, సీనియర్ బైపీసీలో తబుస్సుమ్ 976 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ వీరప్రతాప్, ప్రిన్సిపాల్ జగదీశ్వరరెడ్డి అభినందించారు.

నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో షర్మిల, సుధీర్ కుమార్‌రెడ్డి 466, వెంకటనందిని 464, సీనియర్ ఎంపీసీలో లలితా పావని 987, యశస్విని 984 మార్కులు సాధించారు. వీరిని డీజీఎం రామ్మోహన్‌రెడ్డి, డీన్ చంద్ర కిశోర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, ఏజీఎం వెంకటరామిరెడ్డి అభినందించారు.

- మాస్టర్స్ జూనియర్ కళాశాల ఎంఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు సాయిశ్రీ రక్షిత 500 మార్కులకు గాను 485, నాగధనుశ్రీ 483, మహమ్మద్ 473, చైతన్య 467, సీఈసీ విభాగంలో సానియ తబస్సుమ్ 471, అబ్దుల్ హమీద్ 451, ద్వితీయ సంవత్సరం ఎంఈసీ విద్యార్థి చక్రిక 972, సీఈసీ విద్యార్థులు సారా మరియం 960, ఇర్ఫాన్ 954 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ మునిభాస్కర్‌రెడ్డి, డైరెక్టర్‌లు సంజీవరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.

భావన జూనియర్ కళాశాల విద్యార్థులు...

భావన జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వీరగణేష్, కమాల్ బాషా 461, ద్వితీయ సంవత్సరం బైపీసీలో వీరహర్షిత రెడ్డి 973 మార్కులు మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ రాజారెడ్డి, డైరెక్టర్ షమీవుల్లా, అధ్యాపకుడు నరసింహారెడ్డి అభినందించారు.

విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో..

విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రుక్సాన 983, ఇర్ఫాన 963, బైపీసీలో రిజ్వాన 983, కెజియా 974 మార్కులు సాధించారు. వీరిని డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి, అలీ అక్బర్, ఎం.సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఖాజామైనుద్దీన్ అభినందించారు.

శ్రీవిద్య జూనియర్ కళాశాల: శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఉషశ్రీ, సాహితీ 463, నవాల్, యోషిత 462, బైపీసీలో సఫియా 434, ముయిజ్ 431, సీనాయర్ ఇంటర్ బైపీసీలో హరిణి 982, ఎంపీసీలో భరత్ 985, ధరణీధర్ 985, అఫీషా 984, స్పందన 983 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రమణరావు, డైరెక్టర్‌లు శ్రీకాంత్‌రెడ్డి, రామమోహన్‌లు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన రైతు బిడ్డ

చాపాడు: ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో చాపాడు గ్రామానికి చెందిన రైతు బిడ్డ రాజోలి రాజేశ్వరరెడ్డి ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 465 మార్కులు సాధించాడు. చాపాడు గ్రామానికి చెందిన రైతు రాజోలి మనోహర్‌రెడ్డి, పద్మావతి కుమారుడు రాజేశ్వరరెడ్డి గత ఏడాది పదో తరగతిలో ప్రొద్దుటూరులోని జీవనజ్యోతి పాఠశాలలో చదవి 565 మార్కులు సాధించాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. రాజేశ్వరరెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 85 శాతం మంది విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారని, ఫస్ట్ ఇయర్‌లో 26 మందికి గాను 22 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 89 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఫస్ట్ ఇయర్‌లో ఎం.నాగేశ్వరి 470కి 396, సెకండ్ ఇయర్‌లో మహాలక్ష్మి 1000 మార్కులకు 864 మార్కులు సాధించినట్లు చెప్పారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాయకులు

బ్రహ్మంగారిమఠం: సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని తోట్లపల్లె పంచాయతీలోని నర్సిరెడ్డిపల్లె, తోట్లపల్లె, ఎస్సీకాలనీ, పాపిరెడ్డిపల్లె , బీసీ కాలనీల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. ఓటర్లందరూ జగనన్నకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జీ) మైదుకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణ రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజానాయుడు, తోట్లపల్లె పంచాయతీ సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి, ఎంపీటీసీ రాయపురెడ్డి ఓబుల్‌రెడ్డి, స్థానిక నాయకులు రమణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి. నరసింహారెడ్డి, కంట్రాక్టర్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు నాగిశెట్టిపల్లె పంచాయతీలో ప్రచారం

మండలంలోని నాగిశెట్టిపల్లె పంచాయతీలో శనివారం శెట్టిపల్లె అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్‌యాదవ్ తెలిపారు. ప్రచారంలో జెడ్పీటీసీ, ఎంపీపీలతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

కూటమి నాయకులను నిలదీయండి

మైదుకూరు: అధికారంలోకి వస్తే రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు అమలు చేసిన నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి నాయకులు అంటున్నారని, ఓట్ల కోసం వచ్చినప్పుడు వారిని నిలదీయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మైదుకూరు మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని ఎల్లంపల్లెలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ 2014లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.26,500 కోట్ల బ్యాంకు బకాయిలను డ్వాక్రా మహిళలకు చెల్లించారని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తూ, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో ఆర్థిక సాయం అందించారని పేర్కొన్నారు. ఎల్లంపల్లె సచివాలయం పరిధిలోనే రూ.15 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. మైదుకూరు అంకాలమ్మ గుడి నుంచి ఎల్లంపల్లె సమీపంలోని నానుబాలపల్లె వరకు రూ.2కోట్లతో బీటీ రోడ్డు చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మూలె సుధాకర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఓబుళరెడ్డి, రవి, చిన్న మధు, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేవీ లింగన్న, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, బి.మఠం జెడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుడిపాడు బాబు, ఏవీ సుబ్బారెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మైనారిటీ నాయకులు ట్రాక్టర్ గౌస్, ఖాదర్ షాషా పాల్గొన్నారు.